## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిని వికాస్‌బాబు



**సీతారామపురం జూన్ 15 ప్రభాతవార్త :** రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణకు పుట్టిన రోజు శుభాకాంక్షలను సీతారామపురం మండల టిడిపి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు తెలియజేశారు. ఆదివారం ఆయన మీడ ియాతో మాట్లాడుతు అమరావతి రాజధాని పునర్నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పొంగూరు నారాయణ పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్ళు ఘనంగా జరుపుకోవాలని భగవంతుడ్ని కోరుతున్నామని అన్నారు. పొంగూరు నారాయణ పనితనంతో రాజధాని ప్రాంతం అత్యంత వేగంగా అభివృద్ధి చెంది దేశంలో రెండో స్దానంలో నిలుస్తుందని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిరుపయోగంగా జనరేటర్



**కొడవలూరు, జూన్ 15, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిరుపయోగంగా జనరేటర్ మండలంలో ఎంతో మంది ప్రజా సమస్యల పట్ల అధికారులకు తెలియడం కోసం కార్యాలయంకు చేరుకుంటారు. అయితే విద్యుత్ సరఫరా అంతర్యం కలిగినప్పుడు అటు అధికారులు ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకొచ్చి సమస్య పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వేదికలో పరిష్కారం తహసిల్దార్ - స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, జూన్ 15, ప్రభాతవార్త :** మండలంలో రైతు సమస్యలు ఉంటే జిల్లా అధికారులకు తెలియపరచి వారి ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండల ప్రజలు నేడు జరిగే ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో పాల్గొని సమస్యలు తెలియపరచాలి సమస్య ప్రతి ఒక్కరు అర్జీలు అందజేయాలి తదుపరి సంబంధిత విఆర్వోలతో పూర్తి స్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## విద్యకు దూరమవుతున్న గిరిజన బాలలు



**విడవలూరు, జూన్ 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గిరిజన 11 ఏళ్ల వయసు నిండిన పిల్లలు చదువుకు దూరమై మెకానిక్ షాపులు, చిల్లర అంగడి, బర్రెలు కాపరిగా పనిచ ేస్తున్నారు. అయితే ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలు చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న బిడ్డకు చేయూత జరుగుతుందని సభల్లో నాయకులు తెలుపుతున్నారు. కానీ గిరిజన కుటుంబ బిడ్డలు మాత్రం విద్యకు దూరమైపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాశాఖ జిల్లా యంత్రాంగం గిరిజన పిల్లలపై శ్రద్ధ వహించి సంబంధిత అధికారులకు తెలియపరచి గిరిజన బిడ్డలను ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, జూన్ 15, ప్రభాతవార్త :** గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మతల్లికి ఆదివారం వివిధ రకాల అలంకరణ పూజలు చేశారు. ఉదయం నుండి అభిషేకం, కుంకుమర్చన, సాయంత్రం పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, కార్యక్రమాలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించి దర్శించుకుని స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. అర్చకులు కొన్నగిరి పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాలేపాటి




**దగదర్తి, జూన్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కండలేరులో 36.955 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జూన్15ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి జళాశయంలో 37.955 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2580 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2680 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అంకమ్మతల్లి దర్శనానానికి పెద్ద ఎత్తున భక్తులు



**రాపూరు, జూన్15ప్రభాతవార్త :** మండలంలోని వెపినాపి గ్రామ దేవతైన పోతుకోండ అంకమ్మ తల్లి దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు అంకమ్మ కోండకు చేరుకున్నారు. భక్తులు భక్తితో ప్రార్థిస్తే కోరిన కోరికలు నేరవేర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న అంకమ్మ తల్లిని దర్శించుకునేందుకు రాపూరు మండలం నుండే కాక జిల్లాలోని ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు ఆలయ అర్చక స్వాములు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## నేటి కోనలో యోగాంధ్రాని విజయవంతం చేయండి

**రాపూరు, జూన్15ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం జిల్లాస్థాయిలో నిర్వహించే మెగా యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్,రాపూరు మండల సీనియర్ టిడిపి నేత చెన్ను తిరిపాల్ రెడ్డి కోరారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.కార్తిక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ హాజరైతారన్నారు. ఈ యోగా కార్యక్రమానికి జిల్లాలోని పలు శాఖల అధికారులు, మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు హాజరైతారన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజేపి, జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కోనలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం స్వామి వారి ఆలయం ముందు బాగంలో నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## జూన్17న కందుకూరులో జరుగు పొగాకు రైతుల సదస్సును జయప్రదం చేయండి



**కందుకూరు, జూన్ 15, ప్రభాతవార్త :** పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కోరుతూ కందుకూరులో జరిగే పొగాకు రైతుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని, రైతు సంఘం నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు కందుకూరు సుందరయ్య భవన్లో సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ రైతాంగం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి లక్షలు ఖర్చు పెట్టి పొగాకు పంట వేయగా, ఈ సంవత్సరం ధరలు రైతును నిరాశ పరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసమే పాటుపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తూ ఆచరణలో ఐటీసీ లాంటి గుప్త సంస్థలకు ఊడిగం చేస్తూ, రైతులను నట్టేటా ముంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.180 వేస్తుంటే, రైతులు ఎలా బ్రతకాలని, పెట్టుబడుల కోసం అధిక వడ్డీలు అప్పులు తెచ్చి, అప్పులు కట్టలేక వాళ్ళ ఒత్తిడికి తట్టుకోలేక, ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం కోసం కంపెనీలను ఒత్తిడి చేసి అధిక రేట్లు వేయించాలని, లేకుంటే ప్రభుత్వమే నేరుగా రైతుల దగ్గర పొగాకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ కోసం 300 కోట్లు కేటాయించాలని అన్నారు. 17వ తేదీ కందుకూరులోని 27వ వేలం కేంద్రం వద్ద పామూరు రోడ్డు దగ్గరలో జరిగే నియోజకవర్గ సదస్సుకు, కందుకూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, పొన్నలూరు మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలని రైతు సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మాదాల రమణయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గంటెనపల్లి వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్ గౌస్, గొర్రె ముచ్చు, వరబ్రహ్మకుమార్, దాసరి మాలకొండరాయుడు పాల్గొన్నారు.

## అడవిని తలపిస్తున్న ఉలవపాడు పంచాయతీ వీధులు



**ఉలవపాడు, జూన్ 15, ప్రభాతవార్త :** ఉలవపాడు పంచాయతీ పరిధిలోని పలు వార్డులు, కాలనీల్లో డ్రైనేజీల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. డ్రైనేజీ కాలువకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి మురుగు నీరు జామ్ అవుతుంది. దీంతో కాలువ నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాల సీజన్ రాబోతున్న తరుణంలో డ్రైనేజీలో నీరు నిల్వ ఉండడం వలన దోమలకు నిలయంగా మారుతుందని తద్వారా అనేక రోగాల భారినపడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలో నీరు నిల్వ ఉండటంతో పందుల స్వైరవిహారం చేస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే విధంగా తయారవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి మేము అన్ని రకాల పన్నులు సకాలంలో చెల్లిస్తున్నామని మా వీధి సమస్యలను పరిష్కరించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులో ప్రధాన వీధుల్లోనే ఇలా ఉంటే శివారు కాలనీల పరిస్థితి చెప్పనక్కర్లేదు. స్థానిక వడ్డెరపాలెం, ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న రోడ్డుకు ఇరువైపులా హాస్టల్ భవనం చుట్టూ గడ్డిమొలచి పిచ్చిచెట్లతో కూరకపోయి నీరు పట్టుకోవడానికి వీలు లేకుండా తయారైందని ఎవరు పట్టించుకున్న నాధుడే లేరని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. చుట్టు పక్కల ప్రజలు, పక్కనే ఉన్న ఆసుపత్రులకు వచ్చే ప్రజలు అక్కడ ఉన్న చెత్తచెదారంతో తమకు ఎక్కడ రోగాలు వస్తాయోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్డెరపాలెంలో ఉన్న బజార్లో గత కొన్ని రోజులుగా మురికి కాలువలో ఉన్న డ్రైనేజీని తీయకపోవడంతో కాలువకు ఇరువైపుల చెట్లు పెరిగి తీవ్ర దుర్వాసన రావడంతో చుట్టు పక్కల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని రోడ్లపై ఉన్న చెత్తతో పాటు, డ్రైనేజీ కాలువలో ఉన్న చెత్త, ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఉలవపాడు పంచాయతీలో ఇద్దరు మేస్త్రీలు, 15 మంది పంచాయతీ సిబ్బంది ఉన్నా కూడా పంచాయతీ పరిశుద్ధం లోపం ఎప్పుడు కనపడుతూ ఉంటుంది.

## బోగోలు లో గంగమ్మ పొంగళ్ళు



**బిట్రగుంట జూన్ 15 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ లోని గంగతిప్ప పైన వెంచేసి ఉన్న గంగమ్మ కు ఆదివారం ప్రజలు పొంగళ్ళు పెట్టి తమ మొక్కుబడులు చెల్లించుకొన్నారు. ఈ ప్రాంతమంతా సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని బంధుమిత్ర సమేతంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జులై 10న రాష్ట్రస్థాయి ఎద్దులచే బండలాగుడు పోటీలు



**బిట్రగుంట జూన్ 15 ప్రభాతవార్త:** బోగోలు మండలం పాతబిట్రగుంట ద్వారకా నగర్ శ్రీ షిరిడి శేష సాయి బాబా మందిరంలోజులై 10న ఎద్దులచే బండలాగుడు పోటీలు రాష్ట్ర స్థాయి లో నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కె. బ్రహ్మానందం ఆదివారం విలేకరు లకు తెలిపారు. శ్రీ షిరిడి శేష సాయి బాబా మందిరంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా గురుపౌర్ణమి రజత ఉత్సవాలను మందిర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా ఆధ్యాత్మిక మహాసభలు, భగవన్నామ సంకీర్తనలు, సత్సంగములు, ప్రత్యేక పూజలు,హోమాలు,ఆధ్యాత్మిక గురువులకు సామాజిక సేవకులకు సత్కారములు,రాష్ట్రస్థాయిలో ఎద్దులచే బండ బల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు.

## యోగా, ధ్యానంతో జన్మ సార్ధకమౌతుంది



**బుచ్చి జూన్ 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయింత్రం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్‌నెస్ సంస్దకు చెందిన నెల్లూరు జోనల్ కో ఆర్డినేటర్ ప్రముఖ ఎంజిబి మాల్ అధినేత ఎంఆర్ గంగాదర్ (నెల్లూరు ), నెల్లూరు ఆర్అండ్‌బి సూపరిండెంట్ ఇంజనీరి ఎం.గంగాదర్, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంఇఒ రత్నం, జొన్నవాడ దేవస్దానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా బాధ్యులు బాలు సుబ్బారావు,ఎస్ఎస్ కళ్యాణ మండపం అధినేత తిరివీధి రాధాకృష్ణయ్య, పాల్గోన్నారు.ఈ సందర్భంగా యోగా గురువులు అతిధులు మాట్లాడుతు శరీరానికి యోగా ఎంత అవసరమో, ధ్యాన్యం కూడా అంత అవసరమని అన్నారు. ధ్యానం ద్వారా భగవత్ సాక్షాత్కరం పొందవచ్చునని అన్నారు.యోగా వల్ల సంపూర్ణ మైన ఆరోగ్యం లభిస్తుందని సూచించారు.యోగ,ధ్యానం చేయడం వల్ల మనిషి జన్మ సార్ధకమౌతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గోని యోగా చేశారు.

## డెల్టాలో ఘనంగా మంత్రి నారాయణ జన్మదినత్సోవ వేడుకలు



**నెల్లూరు,జూన్15 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్దానిక పూలే విగ్రహం సెంటర్‌లోని డెల్టా హాస్పిటల్‌లో ప్రముఖ వైద్యులు, తెలుగుదేశం నాయకులు పోకల రవి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి నారాయణ పాల్గొని భారీ కేక్‌కు కట్‌చేశారు. తొలుత మంత్రి నారాయణకు పుష్పవానతో విన్నూత రీతిలో స్వాతగం పలికారు. అనంతరం శాలువాలు కప్పి ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే 2025లో ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన సీనియర్ అద్యాపకులను మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతు తన జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఇంత మంది ప్రేమను పొంద గలగటం పూర్వజన్మ సుకృతమని,నగర ప్రజలకు రుణపడి ఉండామన్నారు. పోకల రవి మాట్లాడుతు మంత్రి నారాయణ ఆధ్వర్యంలో జిల్లాతోపాటూ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగర వాసులకు మెరుగైన సేవలు అందించేందకు నారాయణ అలుపెరుగని పోరాటం సాగిస్తున్నారని, మంత్రి నారాయణ నిండునూరేళ్ల సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నేతలు గునుకుల కిషోర్, సుధామాదవ్, చాట్ల నరసింహారావు, శ్రీరాం, మునిశేఖర్, హాస్పిటల్ సిబ్బంది సుభాషిని, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ నుడా చైర్మన్ ముక్కాల



**నెల్లూరు,జూన్15 ప్రభాతవార్తవిద్య :** ఆదివారం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ జన్మదినోత్సవం సందర్భంగా ఆయను నుడా మాజీ చైర్మన్, ఆర్యవైశ్యమహాసభ మాజీ అధ్యక్షులు ముక్కాల ద్వారకాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో కలుసుకుని శాలువాలు కప్పి ఘజమాలలతో ఘనంగాసత్కరించారు. అలాగే వెండితో ప్రత్యేకంగా తయారు చేసిన నెమలివాహనంపై ఆశీనులైన రాధాకృష్ణుల జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నారాయణ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ముక్కాల కోరారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నారాయణ విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ రాజశేఖర్, మాజీ కార్పోరేటర్ లెక్కల వెంకారెడ్డి, ఆర్యవైశ్య వాణిజ్యసంఘం నేత శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను సత్కరించిన జనసేన నేత నూనె



**నెల్లూరు,జూన్15 ప్రభాతవార్తవిద్య :** రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణను ఆదివారం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ మద్యారపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలను , పండ్లను అందించి జన్మదినత్సోవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు రాష్ట్రాబివృద్ధి కోసం, జిల్లా అభివృద్ధి కోసం మంత్రి నారాయణ నిర్విరామంగా శ్రమిస్తున్నారన్నారు. నగరం అభివృద్ధి పధంలో పయనించటంలో నారాయణ పాత్ర కీలకమని కోనియాడారు. మంత్రి నారాయణ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి పోలయ్య, రాజేష్, పవన్, తాల్లూరి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర మంత్రి వర్యులు పొంగూరు నారాయణకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సోదరులు కోటారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నెల్లూరులోని నారాయణ ఇంటికి చేరుకున్న ప్రశాంతమ్మ నారాయణకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బత్తుల హరికృష్ణ, రావెళ్ళ వీరేంద్ర నాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మంగమూరి శ్రీధర్‌రెడ్డి, మంగమూరు చైతన్యరెడ్డి, అడపాల అనీష్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యాదాత, మానవతామూర్తి డాక్టర్ డీఆర్



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** విద్యాదాత, మానవతామూర్తి డాక్టర్ డీఆర్ అని కావలి ఆర్డీఓ సన్నివంశీకృష్ణ తెలియచేశారు. డీఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్‌లోని డీఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో డీఆర్ పేరుమీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60వేలు విలువచేసే పది కేజీల బియ్యం, వంటింటి సరుకులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆర్డీఓ సన్నివంశీకృష్ణ మాట్లాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను, అవ్వ, తాతలను, పెద్దలను ప్రేమగా, గౌరవంగా చూసుకోవాలని తెలియచేశారు. విశ్వోదయ జవహర్‌భారతి వారు మంచి విద్యతోపాటు సమాజానికి సేవచేయడం గొప్ప విషయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములుగా చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపుతున్న విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డిని అభినందించడం జరిగింది. నిరుపేద వృద్ధులను ఆదుకోవడం ప్రశంసనీయమన్నారు. ఈకార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, డీఆర్ విశ్వోదయ సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్, నర్సింగ్ కాలేజ్ అధ్యాపకురాలు శ్రీదివ్య, రమణయ్య, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దమయంతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** కావలి పట్టణ టిడిపి ముఖ్యనాయకులు, కాపునేత దేవరకొండ శ్రీనివాసులు అమ్మమ్మ మండలి దమయంతి మృతిచెందిన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కోడిపందేలు ఆడుతున్న 12 మంది అరెస్ట్



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** కావలి రూరల్ పోలీసుస్టేషన్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, కావలి రూరల్ ఎస్ఐలు అయిన బాజీబాబు, తిరుమలరెడ్డిలు వారి సిబ్బందితో కలిసి ఆదివారం కావలి మండలం చలంచర్ల గ్రామసమీపం గల అటవీప్రాంతంలో కోడిపందేలు ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 9 కోళ్లు, 12090 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు మాట్లాడారు. కావలి మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే తెలియచేయాలని కోరారు.

## స్వర్గీయ చింతం శేషారెడ్డి 46వ వర్ధంతి



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** కావలి మండలం గౌరవరం గ్రామంలో ఆదివారం స్వర్గీయ చింతం శేషారెడ్డి 46వ వర్ధంతిని రైతుసంఘం వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. చింతం శేషారెడ్డి విగ్రహానికి రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి రమేష్, రైతుసంఘం కావలి డివిజన్ నాయకులు గడ్డం మాల్యాద్రిలు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రకమిటి సభ్యులు టి.మాల్యాద్రి మాట్లాడారు. 1979 జూన్ 15వ తేదీన రైతాంగ సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా వ్యాప్తంగా బంద్ జరిగిన సందర్భంగా కావలి ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగినటువంటి పోలీసు కాల్పుల్లో చింతం శేషారెడ్డి అమరులైనారని తెలియచేశారు. ఇప్పటివరకు రైతాంగ సమస్యలు పరిష్కారం కాలేదని, వాటి పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు చేయాలని తెలియచేశారు. రైతు వ్యవసాయ కార్మికులు గ్రామీణ ప్రజల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మాల్యాద్రి, కె.జాన్, ఉప్పాల యానాదయ్య, చింతం శేషారెడ్డి కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** వీఆర్ హైస్కూల్‌లో మంత్రి నారాయణను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో కలిసి ఆధునీకరణ పనులు పరిశీలించిన సోమిరెడ్డి. తరగతి గదుల్లో ఫర్నీచర్, డిజిటల్ ఎక్విప్‌మెంట్, ప్లేగ్రౌండ్ చూసి ఆశ్చర్యపోయిన సోమిరెడ్డి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ వీఆర్ హైస్కూల్ చూస్తే దిమ్మతిరిగిపోతోంది. ఇంత అద్భుతంగా స్కూల్ రూపు దిద్దుకొంటుందని కలలో కూడా ఊహించలేదు. నారాయణ సార్ టేక్ అప్ చేసి పున:ప్రారంభిస్తున్నారని విన్నాను. కార్పొరేట్‌ని తలదన్నేలా తీర్చిదిద్దారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కల్పించడం ఓ చరిత్ర. వీఆర్ హైస్కూల్‌లో చదివి ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారు. వీఆర్‌సీ లా కాలేజీ ఎన్నికల్లో నిలిచి నేను పాలిటిక్స్ చేశా. అటువంటి స్కూల్ మూతపడితే చాలా బాధపడ్డాం. మూత పడ్డ స్కూల్‌ని తెరిపించటం గొప్ప విషయం కాదు. తాను నడిపే స్కూల్స్‌కి మించి వీఆర్‌ని సిద్ధం చేయటం గొప్ప విషయం. 900 మంది అడ్మిషన్స్‌ని ఒక్క రోజులో చేయటం అభినందనీయం. ప్రజలు మంత్రి నారాయణకు రుణపడి ఉండాలి. పేద పిల్లల స్కూల్ అభివృద్ధికి పాటుపడ్డ మంత్రి కుమార్తెలకు కూడా ధన్యవాదాలు.

## కొనసాగుతున్న రీ సర్వే పరిశీలన



**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కోవూరు పంచాయతీకి సంబంధించి రీ సర్వే పరిశీలన కార్యక్రమం కొనసాగుతుంది. ఆదివారం సైతం భూముల రీ సర్వేకు సంబంధించి రైతుల నుంచి రీ సర్వే సమస్యలపై సంబంధిత పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ రీ సర్వే విషయంలో రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించి లిఖిత పూర్వకంగా అర్జీలు తీసుకురావాలన్నారు. తేలికపాటి సమస్యలు అయితే అక్కడికక్కడే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో రీ సర్వేకు సంబంధించి రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే లిఖితపూర్వక అర్జీలను కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## వైభవంగా సంకటహార చతుర్థి





**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ వినాయక స్వామికి సంకటహార చతుర్థి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలు, పాలు, పెరుగుతో అభిషేక పూజలను ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాధన్న నివాళులు



**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌కు చెందిన జెట్టి రాజగోపాల్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు ఆదివారం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డిలు ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌కేఆర్ గ్రూప్ సభ్యులు జెట్టి శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## మారతారా.. లేదా



**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేడీలుగా, రౌడీలుగా అనుమానితులుగా నమోదైన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని బుద్ధిగా మెలుచుకోవాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ హెచ్చరించారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో ఈ విధమైన కేసులు నమోదుఐన వారు ఇకనైనా బుద్ధిగా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రవర్తనతో నడవకపోతే ఇబ్బంది మీకే అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు , తదితరులు ఉన్నారు.

## వైభవంగా ముగిసిన వెంకన్నపాలెం శ్రీనీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**– భక్తులతో కిటకిటలాడిన శివాలయం**



**తోటపల్లిగూడూరు, జూన్ 15, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలోని శ్రీ బాల త్రిపుర సుందరి నీలకంఠేశ్వర ఆలయంలో గత ఏడు రోజులుగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్త మూలం రెడ్డి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా ముగిశాయి. శుద్ధ ద్వాదశితో ప్రారంభమైన అంకురార్పణతో పాటు వరుసగా రోహణ అంటారా ధ్వజారోహణ, రావణ సేవ నంది సేవ కళ్యాణం పారువేట, ఏకాంత సేవతో బ్రహ్మో త్సవాలు ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలలో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శివపా ర్వతులను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తంగిరాల అంకయ్య ప్రసాద్, తంగిరాల కృష్ణ పవన్‌తో పాటు బండారం ప్రభాకర్ స్వామివారికి వేదమం త్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖుల్లో దైవ భక్తులు కాకాని నరహరిరెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, రవి నాయుడు, రావూరు సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు సేవలు ప్రశంసనీయం

**– ఫాదర్స్ డే సందర్భంగా ఘన సత్కారం**



**నెల్లూరు సిటీ, జూన్ 15, ప్రభాతవార్త :** నెల్లూరు వనంతోపు సెంటర్ జనహిత వాత్సల్య ఆశ్రమం నందు తల్లి తండ్రి లేని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక మార్గం, పెద్దలును గౌరవించే విధానం చిన్నతనం నుండి నేర్పించ డంతో పాటు జాతీయ స్థాయిలో ఐఐటిఎ న్ఐటీల్లో సీట్లు సాధించే స్థాయికి విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తల్లి తండ్రి లేని పిల్లలకు గాడ్ ఫాదర్ లాగా వ్యవహరిస్తున్న జీవి సాంబశివరావు వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీని ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థుల సమక్షంలో ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, చెన్నూరు వెంకటేశ్వర రెడ్డి జనహిత వాత్సల్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఆర్.టి.సి ఉన్నతాధికారిగా సేవలందిస్తూ, ఉద్యోగ సంఘ నాయకుడిగా వ్యవహరిస్తూ పదవీ విరమణ అనంతరం స్వచ్ఛందంగా జనహిత వాత్సల్య ఆశ్రమం నందు పిల్లల అభ్యున్నతికి ఎక్కువ టైం కేటాయించి, మిత్రులు సన్నిహితులు శ్రేయోభిలాషులు ఆశ్రమానికి వచ్చే దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పిల్లలను గొప్పగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు, అనంతరం వాత్సల్య ఎగ్జిక్యూటివ్ సభ్యులు చెన్నూరు వెంకటేశ్వర రెడ్డి కూడా ఆశ్రమ పిల్లల విద్యాభివృద్ధిలో ఎంతో సహాయం చేస్తున్నారని వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మానవ సేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు అరవ పరిమళ, వాత్సల్య ఆశ్రమం దాతలు రఘునాథరాజు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు పొత్తులో భాగంగా మూడు పార్టీల్లో ఆటు ఇటు చేరేందుకు అవకాశం లేదు



**వెంకటాచలం జూన్ 15 ప్రభావతవార్త:** ఎన్డీఏ కూటమిలో భాగంగా బిజెపి జనసేన తెలుగుదేశం మూడు పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పోతు ధర్మాన్ని పాటిస్తూ అధిష్టానం ఇచ్చే సూచనలు మేరకు ఎక్కడా కూడా ఎవరికి కూడా ఇబ్బందులు లేకుండా కలిసిమెలిసి ముందుకు సాగాలి. మూడు పార్టీల్లో బిజెపి పార్టీలో పదవి రాలేదని తెలుగుదేశంలో చేరడం తెలుగుదేశంలో గౌరవం దక్కలేదని జనసేనలో చేరడం జనసేనలో పదవి రాలేదని తెలుగుదేశం లోకి వెళ్లడం ఇలాగా మూడు పార్టీల్లోకి ఒక పార్టీలో ఉన్న నాయకులు ఇంకొక పార్టీలోకి చేరే దానికి అవకాశం లేదు. అలా చేరడానికి అధిష్టానం కూడా ఒప్పుకునే పరిస్థితి లేదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు కూడా గమనించుకొని నడుచుకోవాలి ఏదైనా కలిసిమెలిసి కూర్చొని మాట్లాడుకొని మన సమస్యలను మనం పరిష్కరించుకోవాలి మనకేదైనా అవసరం అయినప్పుడు కూటమిలో ఉన్నటువంటి స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించుకోవాలి. పోతు ధర్మాన్ని పాటిస్తూ ఎక్కడ కూడా మచ్చ లేకుండా సర్వేపల్లి నియోజకవర్గం లో మూడు పార్టీలకు సంబంధించినటువంటి నాయకులు ఒక క్రమశిక్షణగా నడుచుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** కావలి పట్టణ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 1982-83వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల నందు జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల కలయికలో తమతోపాటు పదవ తరగతి చదివిన స్నేహితులు స్వర్గస్తులవడంతో వారిని గుర్తుకు తెచ్చుకుని, వారికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించి అమర్‌రహే స్నేహితులారా అని నినాదాలు చేయడం జరిగింది. అనంతరం అందరూ స్నేహితులు మాట్లాడుకుంటూ మన స్నేహితుల్లో ఎవరికి ఇబ్బంది వచ్చినా అందరూ కలిసి ఒకరికొకరు సహకరించుకుందామని తెలిపారు. ఎవరైనా పేదవారింట్లో ఏమైనా కార్యక్రమం జరిగితే మనందరం సహాయం చేద్దామని తెలియచేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విందును స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుతెలంగాణ ఎసిబి డీఎస్పీ ఏకాంబరం, రమేష్, కావలి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, పోలుబోయిన మధు, బొగ్గవరపు శ్రీనివాసులు, ఆలా శ్రీహరి, తోకల వెంకటేశ్వర్లు, షంషాద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం-విద్యార్థులకు వరం



**అనుమసముద్రంపేట, జూన్15, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు నెరవేస్తుందని ఎఎస్‌పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా తల్లులకు నగదు ఖాతాలో జమ చేశారు. ఈమేరకు ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం ఎస్టీ కాలనీలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్టీకాలనీవాసులు ,విద్యార్థులు , మండల టిడిపి నాయకులు కలిసి సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందేనని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికి పథకం అమలు చేశారన్నారు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేశారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమంది పిల్లలకి తల్లికి వందనం కార్యక్రమం కింద సంవత్సరానికి 15వేల రూపాయల వంతున ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందన్నారు. త్వరలోనే రైతుల సంక్షేమం కోసం ఏడాదికి 20వేల రూపాయలు అందించే అన్నదాత సుఖీభవ , ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేసు ఒదన్నారు. ఇప్పటికే డియస్సీ నోటిఫికేషన్ ద్వారా 16వేల పోస్టులను భర్తీ చేస్తున్నారని , ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్‌లు అందిస్తూ సంక్షేమానికి మళ్ళీ ఊపిరి పోశారన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు, షేక్ జిలానీబాషా, కైపు వెంకటరమణారెడ్డి, దలువాయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానముల భవనంలో న్యాయవిజ్ఞాన సదస్సు



**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** హైకోర్టువారి ఆదేశాలమేరకు కావలి సీనియర్ సివిల్‌జడ్జి గీతావాణి సీనియర్ సిటిజెన్స్‌కు, వృద్ధులకు ఉన్న చట్టాలు, పరిరక్షణ అనే అంశంపై న్యాయవిజ్ఞాన సదస్సును ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి మాట్లాడారు. ఎవరైనా తమ పిల్లలను ఉన్నతస్థాయికి తీసుకువెళ్లిన తర్వాత, తమ పిల్లలు తల్లిదండ్రులను సక్రమంగా చూడకుండా నిర్లక్ష్యం చేస్తే సీనియర్ సిటిజెన్స్ ఆఫ్ ప్రొడక్షన్ యాక్ట్ ప్రకారం స్థానిక రెవిన్యూ, లోక్‌అదాలత్ ద్వారా ఉచిత న్యాయసహాయం పొందవచ్చునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, లీగల్ ఎయిడెడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, న్యాయవాది విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**ఆత్మకూరు, జూన్15, ప్రభాతవార్త:** నెల్లూరు -ముంబాయి జాతీయరహదారిపై ఆత్మ కూరు మున్సిపల్ పరిధిలోని ఏఎస్‌పేట క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన ఓ రోడ్డు ప్రమా దంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంకట్రావుపల్లికి చెందిన పెంచలయ్య, శ్రీనివా సులు ఇరువురు మోటర్‌బైక్‌పై జాతీయ రహదారిపై వేగంగా వస్తూ ఏఎస్‌పేట వైపుకు క్రాస్ అయిన కారును ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. బైక్‌పై వెళుతున్న ఇద్దరు రోడ్డుపై చెల్లాచెదరుగా పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్సకై 108 అంబులెన్స్ వాహనంలో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒకరిపరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం నెల్లూరుకు తరలించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వారం క్రితమే ఇదే ప్రాంతంలో ఒక ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు మృతిచెందిన విషయం తెలిసిందే. జాతీయ రహదారి కావడంతో వాహనాలు వేగంగా రాకపోకలు సాగిస్తుండడం అక్కడ ఏఎస్‌పేటవైపుకు వెళ్ళే క్రాస్ రోడ్డు ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూ ఈప్రదేశం డేంజర్ జోన్‌గా ఉంది. అక్కడ స్పీడ్ బ్రేకర్లు కానీ, వేగ నిరోధకాలు కానీ ఏర్పాటు చేయాల్సిన అవసరంఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాపూరు రాయల్స్



**రాపూరు, జూన్15ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో యువతకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాపూరు రాయల్స్ జట్టు విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొనయి. ఫైనల్‌కు హోం టీం, రాపూరు రాయల్స్ జట్టు చెరుకున్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన హోం టీం జట్టు 76 పరుగులు సాధించగా, 30 పరుగులు సాధించి నరసింహ టాప్ స్కోరర్‌గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రాపూరు రాయల్స్ టీం 77 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి నిర్ణీత ఓవర్లలో 77 పరుగులు సాధించి విజయం సాధించింది. ఈ జట్టులోని క్రిడాకారుడు పాపా 40 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అవార్డు అందుకున్నాడు. విజేతగా నిలిచిన రాపూరు రాయల్స్ టీంకు కప్పుతో పాటు రూ. 20 వేల నగదును నిర్వాహకులు ఆందజేశారు.

## ఉదయగిరి దుర్గంపై బాణసంచా పేలుళ్లు




**ఉదయగిరి, జూన్ 15, ప్రభాతవార్త :** ఉదయగిరి దుర్గంపై నున్న పెద్ద మసీదుపై శనివారం రాత్రి బాణసంచా పేలుళ్లు జరిగాయి. ఫలితంగా ఉదయగిరి దుర్గం దద్దరిల్లిపోయింది. పుట్టిన రోజు వేడుకలు లేక పెళ్లిరోజు వేడుకలో తెలియదు కానీ భారీ స్థాయిలో ఫోకస్ లైట్లు బాణసంచా కాల్చి సంబరాలు మాత్రం జరుపుకున్నారు. ఉదయగిరి దుర్గం అటవీ శాఖ పురావస్తు శాఖ రెండు ప్రభుత్వ శాఖల ఆధీనంలో ఉంది. అటవీ శాఖ చట్టాల ప్రకారం అగ్గిపెట్టె జేబులో పెట్టుకుని అడవిలోకి వెళ్లినా కూడా అటువంటి వ్యక్తిని పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తారు. కానీ రాత్రి వేళ బాణసంచా పేల్చి వన్యప్రాణులను భయభ్రాంతులకు గురి చేసే చర్యలకు పాల్పడిన వారిపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు రావచ్చు శాఖ వాళ్ళు, అటవీ అధికారులు ఇంత మంది ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా బహిరంగంగా దుర్గంపై సంబరాలు జరుపుకోవడం అంతటితో ఆగకుండా ఔట్లు పేల్చి గందరగోళం సృష్టించడం చట్టపరంగా నేరమే..! అక్కడ జరగడానికి ఏమైనా జరిగినా రెండు ప్రభుత్వ శాఖలకు తలనొప్పులు తప్పవు. ఉదయగిరి దుర్గం పర్యాటక కేంద్రమే అయినప్పటికి అటవీశాఖ ఆధ్వర్యంలో ఉండడం వలన అనుమతులు తప్పనిసరిగా తీసకోవాల్సి ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండా దుర్గంపైన సంబరాలు చేసుకుంటూ బాణసంచా పేల్చడం అర్ధరాత్రి వేళ వన్యప్రాణులను భయభ్రాంతులకు గురి చేయడమే. రాత్రి 8గంటల సమయంలో లెక్కకు మించి అవుట్లు పేలుతున్నప్పటికి అటవీశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం అత్యంత బాధాకరమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు స్థానికులు ఉన్నతాధికారులకు ఫోన్లు చేసినప్పటికి స్పందన రాకపోవడం స్థానిక అధికారులు ఫోన్లు తీయకపోవడం జరిగిందని ఆరోపిస్తున్నారు. వేలకు వేలు ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ అడవులను అడవి ప్రాణులను రక్షించే బాధ్యత ఉన్న అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సూచిస్తున్నారు.

## జీవితాంతం గుర్తుండిపోయే దాతృత్వం



**వింజమూరు, జూన్ 15, ప్రభాతవార్త :** మారుమూల ప్రాంతాల్లో ఉన్న రోగులకు నాణ్యమైన కంటి వైద్యాన్ని అందించాలని దృఢసంకల్పంతో అమెరికాలో స్థిరపడిన స్థానిక నివాసి శేగు సుబ్బారావు నిర్మలాదేవి దంపతులు కుటుంబ సభ్యులు. శేగు సతీష్‌కుమార్ నాగ శశికళ ఆదిత్య, విక్రమ్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై సహాయ సహకారాలతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నియోజకవర్గంలో కంటి వైద్య పరీక్షలు శస్త్ర చికిత్సలు నిర్వహించుకున్న రోగుల్లో జీవితాంతం శేగు దాతృత్వం గుర్తుండి పోతుందని క్యాంపు నిర్వాహకులు బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎల్లాల రఘురామిరెడ్డి, ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాలలో కంటి పొర చికిత్స శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం చాలా హర్షణీయమని ఈ శిబిరాన్ని నిర్వహించేందుకు శేగు సతీష్‌కుమార్ కుటుంబ సభ్యుల ఔదర్యానికి మనమెంతో రుణపడి ఉంటామన్నారు. చెన్నై వారి శంకర నేత్ర వైద్యాలయం ఆధ్వర్యంలో ఈ శిబిరం ఆరవ తేదీ నుండి 15వ తేదీ వరకు పది రోజులు పాటుగా జరిగింది. ఈ శిబిరంలో సుమారు 900 మంది కంటి రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 176 మందికి ఇక్కడే శిబిరం వద్ద మొబైల్ వాహనంలో కంటి శస్త్రచికిత్సలు చేశారు. మరో 159 మందిని వివిధ లోపాలు ఉన్న వారిని చెన్నైకి రిఫరల్ చేశారని ఆయన అన్నారు. అక్కడ కూడా ఉచితంగానే చికిత్స అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కార్యక్రమ నిర్వాహక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ఎంతో బాధ్యతాయుతంగా పని చేయడం వలనే కార్యక్రమం దిగ్విజయమైందని ఆయన అన్నారు. అంతే కాకుండా మారుమూల ప్రాంతాలకు కూడా ప్రచారం జరగడం రోగులు ఎక్కువ మంది రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ శిబిరం రోడ్డులో సమీపంలోనే ఉండడం ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. కళాశాల యాజమాన్యం పవన్ కుమార్ ప్రిన్సిపాల్ పద్మనాభం ఎంతో సంతోషంగా ఈ శిబిరాన్ని కళాశాలలో నిర్వహించుకోవడానికి కళాశాలలను ఇవ్వడంతో ఎంతో మంది రోగులు రావడానికి ఇబ్బంది లేకుండా ఉందన్నారు. ఈ శిబిరం విజయవంతానికి ఉపాధ్యాయులు విశ్రాంత ఉద్యోగులు ఎంతో కృషి చేయడంతో కార్యక్రమం సజావుగా జరిగిందన్నారు. శంకర నేత్ర వైద్యాలయ ప్రధాన వైద్యాధికారి గజేంద్ర కుమార్ వర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఎంతో గొప్పదని రోగులు కూడా ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ రోగాన్ని పరీక్షించుకున్నారని ఇది చాలా సంతోషదాయకమన్నారు. సుమారు 176 మంది శస్త్ర చికిత్సగా రావడం పరమానందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి కంటిచూపు అవసరమని అందుచేత శంకర నేత్ర వైద్యాలయం ఈ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా చికిత్స చేయించుకున్న కొందరు మాట్లాడుతూ ఎంత గొప్ప వైద్య శిబిరాన్ని ఎంతో ఖర్చుతో కూడిన వైద్యం ఉచితంగా నిర్వహించడం చాలా అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. సకాలంలో రోగులకు భోజనాలు, తాగునీరు పరిశుభ్రత అందించడంలో నిర్వాహక కమిటీ ఎంతో కృషి చేసిందని ముందుగా వారిని అభినందించాలని వారు తెలిపారు. శేగు కుటుంబ సభ్యులైన వివేకానంద మాట్లాడుతూ జననీ జన్మభూమి గొప్పదని ఆ ఉద్దేశంతోనే ఉన్న ఊరికి ఏదైనా మేలు చేయాలనే ఆలోచనతో రఘురామిరెడ్డిని సంప్రదించడం జరిగిందన్నారు. వెంటనే ఆయన ఒప్పుకోవడం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత వాసులకు చూపులు ప్రసాదించే విధంగా చేపడతామని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు నేత్ర వైద్యశాల వైద్య బృందాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సుజనా ప్రభుత్వ వైద్యాధికారి జి.మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభం, శంకర్ నేత్ర వైద్యాలయ పీఆర్‌ఓ రంజిత్ కుమార్, రోగులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జూన్ 15 ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులు మీదుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ తో కలిసి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నివాసంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కౌన్సిలర్ రహమత్‌బాషా, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ మరియు రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టిడిపి సీనియర్‌నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, బత్తల హరికృష్ణ, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా కౌన్సిలర్ రహమత్‌భాషా తదితరులు పాల్గోన్నారు.

## భక్త కన్నప్ప సినిమాలో గిలక పిలక అనే పాత్రలను ఖండించిన బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ రవిశంకర్ చెరువు.

**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 15 ప్రభాతవార్త:** సనాతన ధర్మం గురించి మాట్లాడే పెద్దలకు కొత్త సినిమా అయినా భక్త కన్నప్ప లోని గిలక ,పీలక పాత్రలు కనిపించలేదా అని బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ రవిశంకర్ చెరువు ఒక ప్రకటన లో ఆదివారం ప్రశ్నించారు. భక్త కన్నప్ప కథకు మూల అంశము శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాత్యం రాసిన వ్యక్తి మహాకవి అష్ట దిగ్గజములు లో ఒకరు ధూర్జటి వారు అని , ధూర్జటి వారు బ్రాహ్మణులు భక్తకన్నప్ప సినిమాలో గిలక పిలక అనే పాత్రలు ఉన్నాయని చెప్పుకునే పాత్రలు కూడా బ్రాహ్మణుల వ్యక్తులే అని పేర్కొన్నారు. బ్రాహ్మణులను ముఖ్యముగా అర్చకులను అపహాస్యము చేయుట ఎంతవరకు సబబుఅని తెలిపారు. నటులు మోహన్ బాబుకు బ్రాహ్మణ లను, అర్చకులను అపహాసం చేయటము ఆనవాయితీగా మారిపోయిందని పేర్కొన్నారు. అసెంబ్లీ రౌడీ సినిమాలో పంతులు పావు సేరు మెంతులు అనే పాట గానీ, అల్లరి మొగుడు సినిమాలోని చిప్పలు దోచే పూజారి అనే డైలాగ్ గాని , అదిరింది అల్లుడు సినిమాలోని కథాంశంలోని ముఖ్య పాత్రల ప్రవర్తనకు మోహన్ బాబు కుమారుడు కూడా అదే దారిలో వెళ్ళుచున్నారని ఆరోపించారు. గతంలో అతని సినిమాలో బ్రాహ్మణుల పాత్రలలలో వారు చేసిన విధానం సమాజంలోని పెద్దలు ఈ విషయంపై ఆలోచించి ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది పేర్కొన్నారు.

# కావలి పట్టణానికి ఒక ఐకాన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు

## కావలి ఎమ్మెల్యే దగుమాటి





**కావలిరూరల్, జూన్ 15 ప్రభాతవార్త** ఎక్కడో పుట్టిపెరిగి మన కావలికి డాక్టర్‌గా వచ్చి ఒకవైపున ప్రజాజీవితాన్ని, మరొకవైపు డాక్టర్ వృత్తిని సమానంగా చూస్తూ ఇంటినే వైద్యశాలగా మార్చుకుని పేదప్రజలకోసం పరితపిస్తున్న ప్రజావైద్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు కావలి పట్టణానికి ఒక ఐకాన్ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు 88వ జన్మదినోత్సవం సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ఆదివారం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ప్రజావైద్యశాలనందు ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు జన్మదినం సందర్భంగా ఆయనకు పూలబొకేను అందచేసి దుశ్శాలువాలతో సత్కరించారు. కేక్‌ను కట్‌చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలకోసం నిరంతరం పనిచేసే డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది పేదవాళ్లకు ఉచిత వైద్యం అందించిన మహానుభావుడు అన్నారు. డాక్టర్ వృత్తిలో, రాజకీయాల్లో మంచి పేరుతెచ్చుకున్న డాక్టర్ ప్రభాకర్‌నాయుడుకి కావలి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలియచేశారు. కావలి నియోజకవర్గం ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. డాక్టర్‌గా, రాజకీయంగా, కుటుంబపరంగా ఎంతో సక్సెస్‌ను సాధించడం జరిగిందన్నారు. ఆస్తులు కర్పూరంలా కరిగిపోయినా పేదవాళ్లకు సేవచేసిన మహోన్నత వ్యక్తి అని తెలియచేశారు. తన హాస్పిటల్‌లో పనిచేసే ప్రతిఒక్కరికి కోట్లాదిరూపాయలు విలువచేసే స్థలాన్ని ఉద్యోగస్తులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిచేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తూ కావలిని కాపుకాస్తానని తెలియచేశారు. డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. నా పుట్టినరోజు వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, నా జీవితంలో ఎంతో మంది నాయకులను చూశానని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలాంటి నిజాయితీగల రాజకీయనాయకుడిని చూడలేదని తెలియచేశారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే దగుమాటితోనే సాధ్యమని, ఇలాంటి నాయకుడు దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని తెలియచేశారు. గెలిచిన సంవత్సరం రోజులలోనే కావలి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధిచేసి చూపించారని తెలియచేశారు. డైనమిక్ ఎమ్మెల్యే దగుమాటికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియచేశారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు విచ్చేసిన ప్రముఖ కంటివైద్య నిపుణులు డాక్టర్ రబ్బానిబేగంకు, ప్రముఖ జనరల్ మెడిసిన్ వైద్యనిపుణులు డాక్టర్ ఎ.దినేష్‌రెడ్డిలకు, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే దగుమాటికి కావలి పట్టణ పురప్రజలకు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలియచేశారు.



## ఏపిఎస్ఆర్‌టిసి అధికారులపై ఆగ్రహం



**ముత్తుకూరు, జూన్ 15, ప్రభాతవార్త** ముత్తుకూరు మండల కేంద్రంలోని ఏపిఎస ఆర్‌టిసి బస్టాండ్‌ను నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. స్థానిక బిజెపి నాయకులతో కలిసి బస్టాండ్ ఆవరణ, పరిసరాలు పరిశీలించారు. ముత్తుకూరు బస్టాండ్ నిర్వహణ పై అసంతృప్తి ఆర్టీసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఛైర్మన్, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఈపూర్ శివయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లకే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు




**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఎన్టీఆర్ సుజల సురక్ష మంచినీటి ప్లాంట్‌లను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ప్లాంట్ వద్ద ప్రత్యేక పూజలు మంత్రి నిర్వహించారు. రూ.2లకే 20లీటర్లు అందించిన మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మంచినీటి దాతగా మంత్రి నారాయణని మహిళలు అభివర్ణించారు. అనంతరం టీడీపీ శ్రేణులు మంత్రితో భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నేత ముక్కాల ద్వారకానాథ్



**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు నగర ప్రముఖులు టీడీపీ నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మధ్యాహ్నం నారాయణ మెడికల్ కళాశాల క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నుడా మాజీ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్ రాజశేఖర్, టీడీపీ ముఖ్య నేత లెక్కల వెంకరెడ్డి, ఆర్యవైశ్య వాణిజ్య సంఘం నేత శ్రీరామ్ సురేష్, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డితో కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణానికి అలాగే నెల్లూరు నగర అభివృద్ధికి నారాయణ చేస్తున్న కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శాలువాతో సత్కరించి రాధాకృష్ణుల వెండి జ్ఞాపికను మంత్రి నారాయణకు అందజేశారు.

## సోమిరెడ్డి డ్రైవర్ కరుణాకర్ మృతి



**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** మూడు దశాబ్దాలకు పైగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వ్యక్తిగత డ్రైవర్‌గా వ్యవహరించిన కరుణాకర్. 33 ఏళ్ల క్రితం సోమిరెడ్డి మొదటి సారి టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సమయంలో డ్రైవర్‌గా విదుల్లోకి చేరిక. క్రమశిక్షణతో పాటు ప్రమాదరహిత డ్రైవింగ్‌కు మారుపేరుగా నిలిచిన కరుణాకర్. సోమిరెడ్డి కుటుంబానికే కాక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరికి ఆత్మీయుడిగా గుర్తింపు. కొంత కాలంగా అనారోగ్య కారణాలతో డ్రైవింగ్‌కు దూరంగా ఉన్నప్పటికి కరుణాకర్‌ను కార్యాలయ విధుల్లో కొనసాగింపు గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయిన కరుణాకర్. నెల్లూరు రూరల్ మండలం గుడిపల్లిపాడులోని కరుణాకర్ నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దంపతులు, టీడీపీ నేతలు. కరుణాకర్‌తో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుని బాధపడిన సోమిరెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు.

## ఘనంగా మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు


- వంద మంది విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు





**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న మసిజ్ ఏ ఔలియా మసీద్ మదరసలో ఉన్న వంద మంది అనాథ పిల్లలకు 42వ డివిజన్ టీడీపీ నాయకులు ఖలీల్ అహ్మద్, కాలేషా, మున్నా ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ మంత్రి నారాయణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదరస మత పెద్దలు ఇమ్రాన్ సూఫీ, సభ్యులు జుబేర్ బాషా సమక్షంలో విద్యార్థులచే మంత్రి నారాయణ కోసం కుటుంబ యోగక్షేమాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నారాయణ అభిమానులు ఉన్నారు.

## పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్




**కావలిరూరల్, జూన్15 ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, ప్రజావైద్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు అని వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు తెలియచేశారు. డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు 88వ జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని డాక్టర్ ప్రభాకర్‌నాయుడు హాస్పిటల్‌నందు ఆదివారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఆయనను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు ఉద్యోగరిత్యా ప్రభుత్వ వైద్యునిగా 1980వ సంవత్సరంలో కావలి ఏరియా వైద్యశాల నందు ఉద్యోగబాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలియచేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియచేశారు. స్వంత వైద్యశాలను ఏర్పాటుచేసుకుని పేద ప్రజలకు ఎన్నో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించడం జరిగిందని తెలియచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు 134 ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, వివిధ విభాగాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్యశిబిరాల్లో ఉచితంగా అన్ని వసతులు ఏర్పాటుచేసి ఎంతో సహాయసహకారాలు అందించి వారి జీవితాల్లో వెలుగును నింపారని తెలియచేశారు. ఇప్పటివరకు అన్ని రకముల వైద్యసేవలతోపాటు వారి సర్వీసులో ఒక లక్ష పైచిలుకు ఆపరేషన్లు నిర్వహించడంపట్ల ఆయనకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మొగల్ సలీంబేగ్, రాయపాటి దిలీప్‌కుమార్, ఎంవియన్ ప్రసాదరావు, రమేష్, సయ్యద్ ఘనీబాష, తోట వెంకటేశ్వర్లు, గంగపట్నం సురేంద్ర, షేక్.ఖాదర్‌బి, అబ్దుల్ అలీమ్, ఆకుల రమణయ్య, ఎం.మాలకొండారెడ్డి, దామా మధుసూదన్‌రావు, సోమిశెట్టి బ్రహ్మయ్య, అజిత్‌బాబు, ఘంటసాల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరును వైసీపీ నాశనం చేసింది

- కోటమిట్టలో మంత్రి నారాయణ ఫైర్



**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** గత ఐదేళ్లలో నెల్లూరు నగరాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ స్కీములను పక్కన పెట్టేసిందన్నారు. కోటమిట్టలో నాలుగున్నర కోటి విలువైన ఐదు స్వీపింగ్ మిషన్లను ఆయన ప్రారంభించారు. దీంతో కార్పొరేషన్‌లో స్వీపింగ్ మిషన్ల సంఖ్య 22కు చేరింది. ప్రధాన వీధుల్లో మ్యానువల్ స్లీపింగ్ స్వస్తి పలుకుతూ రోడ్ల పరిశుభ్రత ధ్యేయంగా నెల్లూరు కార్పొరేషన్ పనిచేయబోతోంది. అవసరాన్ని బట్టి విడతల వారీగా స్లీపింగ్ మిషన్ల సంఖ్యను పెంచేలా మంత్రి నారాయణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు నెల్లూరు నగర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని, తాను గతంలో శ్రీకారం చుట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ స్కీమును వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. మా హయాంలోనే నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, పార్కుల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. క్లీనింగ్ మిషన్ల ద్వారా 49 రోజుల్లోనే నెల్లూరులో దమ్ము లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, 42, 43 క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చాఫ్‌ర్ షరీఫ్, 42 డివిజన్ కోఆర్డినేటర్ మైనుద్దీన్, 42 డివిజన్ మైనార్టీ నాయకులు జాఫర్, కాలేశా, ఖలీల్, 43 డివిజన్ మహిళా క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గౌసినిస జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులతో కూడిన తల్లికి వందనం



**కోవూరు, జూన్ 15 ప్రభాతవార్త :** గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి షరతులు లేకుండా విద్యార్థులకు అమ్మఒడి అందిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో షరతులతో కూడిన తల్లికి వందనం అందిస్తున్నారని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు అమ్మఒడి కింద 14 వేలు ఇస్తే ఆ వెయ్యి రూపాయలు ఎవరి ఖాతాలోకి వెళ్లాయని అప్పట్లో నారా లోకేష్‌బాబు విమర్శించారన్నారు. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ప్రచారంలో ప్రతి విద్యార్థికి 15 వేలు ఇస్తామని ప్రకటించి తీరా ప్రస్తుతం తల్లికి వందనం కింద 13 వేలు ఇస్తున్నారని, మిగతా 2 వేలు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. ఈ కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలను ఆశించిన మేర అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాలనలో కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే ప్రభుత్వం నడిచిందని, రెండు సంవత్సరాల పాటు కరోనాతో వ్యవస్థలు ఇబ్బంది పడినా అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రజలను ఆదుకున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడని, ఆడబిడ్డకు 18 వేలు ఎటు పోయిందన్నారు. అదేవిధంగా మహిళలకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు ఇస్తామని ప్రకటించి సంవత్సరం కావస్తున్నా ఆ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన శిలాఫలకాలకు ప్రస్తుతం ప్రారంభోత్సవాలు తప్ప ఈ కూటమి ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదన్నారు. వాస్తవంగా అంబేద్కర్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలు కావాల్సి ఉండగా.. ఈ కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం కాలం పాటు వైసీపీ నాయకులను, కార్యకర్తలను వివిధ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపడం తప్ప వీరు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో క్యాలెండర్ ఏర్పాటు చేసి ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా వారి వారి ఖాతాల్లో చేరేవన్నారు. నవరత్నాల్లో భాగంగా ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించకుండా ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ముందుకు సాగాలేతప్ప రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు.

## మంత్రి నారాయణ పుట్టిన రోజు సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపు

- రక్తదాతలను అభినందించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి




**నెల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 68వ పుట్టిన రోజును పురస్కరించుకుని నారాయణ యూత్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఆదివారం గోమతి నగర్ నందు గల మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో 200 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. నారాయణ యూత్ సభ్యులు లెకిన్‌రెడ్డి, కోటారెడ్డి, సుభాష్ హేమంత్, యశ్వంత్ తదితరుల నేతృత్వంలో పెద్ద ఎత్తున యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని సందర్శించి శిబిరంలో పాల్గొన్న యువకులను పేరుపేరునా పలకరిస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినిస్తాయన్నారు. బ్లబ్ బ్యాంకుల్లో సరైన రక్త నిల్వలు లేక ఎంతోమంది అభాగ్యులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని వేమిరెడ్డి పేర్కొన్నారు.

## 17 నుండి అయ్యప్పస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు, జూన్15 ప్రభాతవార్తవిద్య :** ఈనెల 17 నుండి నగరంలోని స్థానిక వేదాయపాలెంలోని అయప్పస్వామి ఆలయంలో శ్రీ గురువాయూర్ మహావిష్ణుస్వామికి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ అధ్యక్షులు గుడాల శేషగిరిరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 17వ తేదీ మంగళవారం ఉదయం శత కలశాభిషేకం అంకురార్పరణ, 18న 8.30 గంటలకు ద్వజారోహణ, నిత్య హోమము, సుదర్శన హోమం, సాయంత్రం శేషవాహణ సేవలు ఉంటాయన్నారు. అలాగే 19న నిత్య హోమాలు, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి తిరుమంజనం, లక్ష్మీయాగం, సాయంత్రం హనుమంత సేవ, 20న ఉదయం నిత్యహోమాలు, ధన్వంతరి ఆష్టాక్షరిహోమం, సాయంత్రం గరుడసేవ లు గావిస్తామని తెలిపారు. 20న తిరు కళ్యాణ మహోత్సవం, ఊంజలసేవ 22న ఉదయం స్నపన తిరుమంజనం, చక్రస్నానం, మహగ్రీవ హోమం, సాయంత్రం ద్వాదశ ఆరాధన, మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, ద్వజావరోహణం, శ్రీ పుష్పయాగం, శాతుమురై, తీర్థ ప్రసాద వితరణ ను చేపట్టనున్నామని, అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, శ్రీకాంత్‌రెడ్డి, పిటి జగన్నాధం, కత్తి మెహన్‌రావు, రమణయ్య, శంకరన్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై ఆత్మారాముడు



**సంగం జూన్ 15 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సీతాలక్ష్మణ సమేతుడైన ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తి శేషులు బండా బలరామిరెడ్డి స్పెసిపిక్ ఎండో మెంట్ బండా మల్లికార్జునరెడ్డి, కీర్తి శేషులు బండానారాయణరెడ్డి, బండా హరికిషోర్‌రెడ్డి, శిద్దారెడ్డి సుధాకర్‌రెడ్డి వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ వరప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

# రాజుల కాలాన్ని గుర్తు చేస్తున్న ఓ విద్యార్థి

**తోటపల్లిగూడూరు, జూన్ 15, ప్రభాతవార్త :** గతంలో రాజుల కాలంలో వారి పిల్లలను పాఠశాలలకు పంపించాలంటే గుర్రపు బండ్లపై పంపించేవారు అయితే ఈ కాలం నాటి పిల్లలను పాఠశాలలకు పంపించాలంటే వారి తల్లిదండ్రులు కొంత మంది అయితే సైకిల్ కొనిచ్చేవారు. మరి కొంత మంది ఆర్టీసీ బస్సులలో పంపించేవారు. భాగా స్తోమత ఉన్న వాళ్లయితే కార్లలో పంపించేవారు. ఇలా పిల్లలను స్కూళ్లకు పంపుతూ ఉంటారు. అయితే తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఓ విద్యార్థి గుర్రముపై వచ్చి చదువుకొని అదే గుర్రంపై వెళ్లడం విద్యార్థులను ఉపాధ్యాయులను గ్రామస్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వివరాల్లోకి వెళ్తే.. కోడూరు పంచాయతీలో ఉన్న కోడూరు బిచ్ సమీపంలోని ముత్యాల తోపు పుట్టపుపాలెంకు చెందిన విద్యార్థి గత సంవత్సరం కాలంగా ప్రతి రోజు ఆ విద్యార్థి గ్రామం నుంచి గుర్రంపై స్కూల్‌కు వచ్చి ఆ గుర్రాన్ని స్కూల్ ఆవరణంలోనే కట్టేసి ఉంచుతాడు. ఆ విద్యార్థి స్కూల్ నుంచి వచ్చేంతవరకు ఆవరణంలోనే పచ్చిగడ్డి ఆకులు అలాంటి తింటూ అక్కడే ఉంటుంది. స్కూల్ ముగిశాక ఆ విద్యార్థి గుర్రం వద్దకు రావడంతో ఆ అబ్బాయిని ఎక్కించుకొని నేరుగా ఇంటికి తీసుకు వెళ్తుంది. అయితే ప్రతినిత్యం ఈ అబ్బాయి స్కూల్‌కు గుర్రం మీద రావడం చూస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఓ పక్క ఆశ్చర్యానికి గురవుతూ ఆనందం కూడా వ్యక్తం చేస్తున్నారు. 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి ప్రతి రోజు గుర్రం మీద వస్తూ ఉండడం చూస్తున్న గ్రామాలలోని ప్రజలు అందరూ కూడా ఆశ్చర్యంగా తిలకిస్తూ ఉన్నారు. ఈ విద్యార్థి గుర్రంపై రావడంపై స్కూల్ టీచర్ ఫణి కుమార్‌ను అడగగా విద్యార్థి గత సంవత్సర కాలంగా గుర్రంపైనే వస్తూ ఉన్నాడని ఆయన తెలిపారు. ఆ గుర్రంపై వస్తున్న ఆ విద్యార్థి స్కూల్ లోపలకు వస్తుండడంతో గుర్రం వెంబడి పిల్లలందరూ కోలాహాలంగా ఉత్సాహంగా వస్తూ ఉంటారని ఇది చూసిన టీచర్లుగా మాకు కూడా ఆనందంగా ఉంటుందని ఆయన తెలిపారు, ఏదేమైనా ఈ అబ్బాయి గుర్రంపై స్కూల్‌కి రావడం చూస్తుంటే రాజుల కాలాన్ని గుర్తు చేస్తున్నాయని ప్రజలు పిల్లలు ఆ స్కూల్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



